# గోరింటాకు

## ఎం. రవి ప్రసాద్



ఆకాశంలో చందమామ మబ్బులతో దొబూచులాడుతోంది. ఆషాఢమాసపు చివరి రోజులు. అక్కడక్కడ నల్లని మేఘాలు హడావుడిగా వెళ్ళిపోతూ అభిసారికలను గుర్తు చేస్తుంటే అందందు కన్పించే తెలిమబ్బులు నూత్నవధువుల సోయగంతో మందగమనలై చరిస్తున్నాయి.

చేతులకు పెట్టుకొన్న గోరింటాకు ఆరటం కోసం ఆరుబయట వేసిన పెద్ద మంచం మీద పడుకొని ఆకాశంలోకి చూస్తూ ఆలోచనల్లో పడింది మధులలిత. అరవిచ్చిన పరువం మనసులో ఏవో తెలియని ఊహలు రేపుతోంది చల్లని చిరుగాలి శరీరాన్ని తాకుతూ గిలిగింతలు పెట్టి అల్లరి చేస్తోంది. వేగంగా వచ్చిన గాలికి పైట ప్రక్కకు పోతుంటే చేతి గోరింటాకు పోకుండా ముంజేతితో నే పైట సరి చేసుకుంటూ ప్రక్కకు తిరిగి మధూకి ఎదురుగా కూర్చొని సన్నజాజుల్ని మాల కడుతున్న ప్రవీణ కన్పించింది.

'ఈ రోజు బావ వస్తాడు కాబోలు' అనుకున్నది తనలో తానే ఆ మాటలు వినబడినట్లున్నాయి. ఒక్కసారి తల పైకెత్తి చూసి మళ్ళీ మామూలుగా తన పనిలో మునిగిపోయింది ప్రవీణ. పెళ్లయిన దగ్గర్నుంచి ఏదో ఆలోచనల్లో ఉంటూ ఒంటరిగా ఆనందాన్ని అనుభవిస్తున్న ప్రవీణను చూస్తే నవ్వు వచ్చింది మధూకి. తనలో తానే నవ్వుకుంది. అందుకే అంటారు ఆడపిల్ల అంటే ఆడ పిల్లని. పెళ్లంటే సిగ్గుతో ముడుచుకు పోయే ప్రవీణ ఇప్పుడు బావ వస్తాడంటే చాలు చక్కగా స్నానం చేసి, కళ్ల నిండా కాటుక పెట్టుకొని, తెల్ల చీర కట్టుకొని ముస్తాబవుతుంది. ఇంట్లో పనంతా కలుపుకొని చేస్తున్నట్లు నటిస్తుంది. కాని చెవులు మాత్రం బస్సు మ్రోత మీద, వీధి గేటు మీద ఉంచేస్తుంది.

ఎస్సైన్‌మెంటు పూర్తి చేసుకోవాలని గొడవ చేసినా వినకుండా రెండు చేతుల నిండా ఇంత గోరింటాకు పట్టించి, ఆషాఢ మాసం, ఐదవతనం అంటూ ఏదో కబుర్లు చెప్పి తనను కూడ ఇబ్బంది పెట్టేసింది. అయినా ఈ పెళ్ళిళ్లేమిటో, ఈ ఎదురు చూడటాలు ఏమిటో? ఈ తెల్లచీరలు ఏమిటో అంతా అదో రకం పిచ్చి.

'ఏమిటో నీలో నువ్వే నవ్వుకుంటున్నావు ఎవరు గుర్తొచ్చారు' మాలను తలలో పెడుతూ

నర్సింగ్‌హోమ్‌లో మా క్లాస్‌మేట్ రఘుకు జ్వరం వచ్చి పడివున్నాడు. అందువల్ల నేను వెళ్ళి చూడాలి రవికి జ్వరం వచ్చిన సంగతి సావిత్రమ్మగారికి తెలియనియకు. ఈ స్థితిలో ఆమె ఏమాత్రం ఆందోళనపడ్డా ప్రమాదం' అంది.

"అయ్యో! అదేమిటే' రవికి ఇప్పుడే జ్వరం రావాలా' సరే! కానియ్' అవసరం వచ్చినప్పుడు ధైర్యంగా నిలబడాలి" తల్లి మాటలు పూర్తి కాకుండానే వాకిట్లోకి వెళ్ళి రిక్షా ఎక్కింది మంజు.

తీరా రిక్షా ఎక్కాక 'సరోజ ఇంకా ఫోను చేతిలో పెట్టుకుని నిలబడి వుంటుంది ఆమెకు నేను ఏమి సమాధానం చెప్పలేదు" అనుకొని పోనీ రిక్షా ఆపి దిగివెళ్ళి ఆమెకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇద్దామా అనుకుంది. "ఎందుకు' రెండు నిముషాలలో ఎటుదిరిగి నర్సింగ్‌హోమ్‌లో వుంటాను, అనుకొని-

"ఆస్పత్రికి పోనీవయ్యా' అని రిక్షావాడితో అన్నది.

